TRC
TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

05.04.2014
హైద్రాబాద్

# టిఆర్‌సి చర్చ ప్రెస్ నోట్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 05.04.2014, శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్ లోని చంద్రం భవన్‌లో ఈ వారం **"తెలంగాణ భవిష్యత్-విభిన్న దృక్పథాలు"** అనే అంశంపై 116వ చర్చా కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీధర్‌రావ్ దేశ్‌పాండే, డా॥ సూరేపల్లి సుజాత, శ్రీ నలమాస కృష్ణ, శ్రీమతి కటికనేని విమల, శ్రీ ఎర్రమళ్ళ రాములు, శ్రీ స్కైబాబా, శ్రీ చందా రాములు, శ్రీ బండారి శ్రీనివాస్, శ్రీ ప్రమోద్ రెడ్డి, శ్రీ బస్వంత్, శ్రీ అజయ్, శ్రీ కరుణాకర్ రెడ్డి....వక్తలుగా పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలు కలలు గన్న తెలంగాణకోసం తెలంగాణలో వివిధ సంస్థలు, వేదికలు, వ్యక్తులు, తెలంగాణ మేనిఫెస్టోలను తయారు చేస్తున్నాయి. మూడు తరాలుగా పోరాటం చేస్తున్న సబ్బండ వర్గాలు, సకల జనులు ఎటువంటి తెలంగాణను కోరుకుంటున్నారు అనే అంశాలపై చర్చను నడిపిస్తున్నారు. ఇదే వేదిక గత రెండున్నర సం॥లుగా 115 అంశాలపై చర్చలు చేసింది. అన్ని అంశాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కారణమని చెప్పడం జరిగింది. అయితే అనేక ఆంక్షలతో ఏర్పాటు జరిగిన తెలంగాణ భౌగోళికంగానే కాదు, ఈ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా ఉండాలని కోరుకుంటున్న సంస్థలు, విద్య, వైద్యం, వ్యవసాయం, సాంఘిక సంక్షేమం,, సాగునీరు, త్రాగునీరు,, పారిశ్రామిక విధానం, ఉపాధి కల్పన, మౌలిక వసతులు, లాంటి అనేక అంశాలమీద ముసాయిదాలు తయారు చేస్తున్నాయి.

మొదటగా తెలంగాణ రాష్ట్రంపై ఉన్న ఆంక్షలు తొలగించుకుని ఆంక్షషలు లేని తెలంగాణ ఏర్పాటు చేయాలి. విద్యావ్యవస్థను సమూలంగా సంస్కరించి సీమాంధ్ర వలసవాద ప్రభావాల నుమచి, కార్పొరేట్ కబంధ హస్తాల నుంచి విముక్తం చేసి నూతన విద్యా విధానాన్ని రూపొందించాలి. తెలంగాణలో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ జరగాలి. కొత్త చెరువుల నిర్మాణం జరగాలి. సీమాంధ్ర వలస ప్రభుత్వాలు మూసివేసిన ప్రభుత్వ రంగ పరిశ్రమలను పునరుద్ధరించాలి. యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. ఈ పరిశ్రమల్లో భూమి పుత్రులకే 80% ఉద్యోగావకాశాలు కల్పించాలి. సీమాంధ్ర వలస ప్రభుత్వాలు, పెట్టుబడిదారులకు అక్రమంగా అగ్గువ-తక్కువకు కట్టబెట్టిన భూ కేటాయింపులను రద్దుచేసి, వాటని ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగించాలి. తెలంగాణలో ఎన్‌కౌంటర్లు లేని రాజ్యాంగబద్ధ పాలనకు హామీ ఇవ్వాలి. భావ ప్రకటనా స్వేచ్ఛ, పౌర, మానవ హక్కుల పరిరక్షణకు హామీ ఇవ్వాలి. పదేళ్ళ ఉమ్మడి రాజధాని, గవర్నర్ అధికారాలు, తెలంగాణపై ఉండకుడదు. ఉమ్మడి హైకోర్టు, పబ్లిక్ సర్వీస్ కమీషన్, పోలవరం నిర్మాణం-జాతీయ హోదా వంటి ఆంక్షలను తొలగించుకోవాలి. ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసీ కౌన్సిల్‌కు స్వయం నిర్ణయాధికారాన్ని ఇవ్వాలి. అమరుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. ఉద్యమ సందర్భంలో విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి. స్త్రీల ఉన్నత విద్యావకాశాలు మెరుగుపరచడం కోసం తక్షణ ప్రణాళికలు యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలి. వెంటనే 2 మహిళా యూనివర్సిటీలను నెలకొల్పాలి. ఉద్యోగులకు రవాణా సౌకర్యాలను కల్పించే బాధ్యతను అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు తప్పనిసరి చేయ్యాలి. స్థానిక విత్తన బ్యాంకులను నెలకొల్పి, స్థానిక విత్తన పరిశోధనలను ప్రోత్సహించాలి. విద్యుత్ ఉత్పత్తిలో

TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

తెలంగాణకు పూర్తి రాయితీలు ఇవ్వాలి. సౌర విద్యుత్ ప్రణాళికలను ప్రోత్సహిమచాలి. పాలనా వ్యవస్థల్లో అన్ని స్థాయిల్లో దామాషా ప్రకారం స్త్రీల భాగస్వామ్యాన్ని 50% వరకూ పెంచాలి. తెలంగాణలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి. హైద్రాబాద్ నగరంపై ట్రాఫిక్ ఒత్తిడిని, నగర అభివృద్ధిని వికేంద్రీకరించాలి. అన్ని సౌకర్యాలు కలిగిన శివారు ప్రాంతాల పట్టణీకరణపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలి. హైద్రాబాద్ నగర సాంస్కృతిక ఔన్నత్యానికి ప్రతీకలుగా నిలచిన బోనాల పండగను, మొహరం పండుగను తెలంగాణ రాష్ట్ర పండుగలుగా ప్రకటించాలి. తెలంగాణకోసం, నూతన సమాజం కోసం కలగంటూ నేలకొరిగిన అమర వీరులకు నివాళిగా మెమోరియల్ పార్క్‌తోపాటుగా ఒక తెలంగాణ కల్చరల్ సెంటర్ నిర్మించాలి .....లాంటి అనేక అంశాలతో ఏర్పాటు చేసిన మేనిఫెస్టోలపై చర్చా కార్యక్రమం జరిగింది.

ఈ చర్చలో మెంచు రమేష్, ఎన్. సతీష్, పిట్టల శ్రీశైలం, కొమ్మిడి నర్సింహారెడ్డి, డా. ఎ.కె.ఖాన్, రాజ్‌గౌడ్, బోనాల ప్రకాష్, వివేక్, శోభ, కిరణ్‌కుమార్ మొ॥ వారు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**
తెలంగాణ రిసోర్స్ సెంటర్